వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 01 ఆగస్టు 2024





బద్వేలు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



కలెక్టరేట్‌లో ఉన్న వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ శివశంకర్ నిర్వహించిన ఇంటరాక్షన్ విత్ మీడియా కార్యక్రమంలోని దృశ్యాలు

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి





**కడప, జూలై 31, ప్రభాతవార్త**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ హాలులో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, ఏఎస్పీ సుధాకర్‌లతో కలిసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15న స్థానిక పోలీసు పరేట్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబసభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రాకేష్‌ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఎ, డ్వామా, హార్టికల్చర్, ఏపిఎంఐపి జలవనరుల శాఖ, వ్యవసాయం, ఎస్సీ కార్పొరేషన్, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డిఈఓను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువులోపు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఇన్‌చార్జి ఆర్డిఓ వెంకటపతి, సిపిఓ వెంకటరావు, జడ్పీ సిఇఓ సుధాకర్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఎంహెచ డా నాగరాజు, వ్యవసాయ శశఖ జెడి నాగేశ్వరరావు, డిటిసి మీరా ప్రసాద్ అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కదిరాయచెరువులో వ్యక్తి దారుణహత్య

**పీలేరు, జూలై 31 ప్రభాతవార్తః**



మండలంలోని కదిరాయచెరువులో మంగళవారం రాత్రి వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు కదిరాయచెరువు చెందిన ఉసిరికాయల రామచంద్ర(45) తన గ్రామం నుంచి కిలోమీటరు దూరంలో వడ్డిపల్లె సమీపంలో తన పొలంలో ఆవులకు షెడ్ వేసుకుని పశుపోషణ జీవనంగా జీవిస్తున్నారు. ఈ క్రమంలో తను కాపురం ఉన్న కదిరాయచెరువు గ్రామం నుంచి యధావిధిగా మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో తన కుమారుడు వినోద్‌కుమార్(7) తో కలిసి మోటారు సైకిల్‌పై వెళ్లి షెడ్డు బయట మంచం వేసుకుని ఇరువురు నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ముసుగులు ధరించి రామచంద్రపై పదునైన ఆయుధాలతో దాడిచేశారు. ఈ అరుపులకు పక్కనే మంచంపై ఉన్న కుమారుడు వినోద్‌కుమార్ మెలుకువ వచ్చి లేచి చూసి భయభ్రాంతులకు గురై షెడ్డులోపలికి వెళ్లి గడియపెట్టుకున్నాడు. షెడ్డులో ఉన్న వినోద్‌కుమార్ భయంతో నిద్రలోకి జారుకున్నాడు. బుధవారం ఉదయం లేచి పక్క పొలానికి చెందిన రైతు చలపతి మోటారు సైకిల్‌పై ఇంటికి వెళ్లి భయంతో తల్లికి సమాచారం ఇచ్చారు. మతునికి భార్య లలిత, కుటుంబ సభ్యులతో సంఘటనా స్థలానికి వెళ్లగా రామచంద్ర తీవ్ర రక్తగాయాలతో మతిచెంది ఉన్నాడు. మతునికి 20 సంవత్సరాల క్రితం ఒక హత్యకేసులో నిందితుడిగా ఉండి 10 సంవత్సరాలు జైలు అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. మతుడు షెడ్డు వేసిన పొలం సైతం వివాదాస్పదమై కోటకొండ వెంకటేష్ అను అతనితో ఘర్షణలు జరిగి 2023లో ఇరువురి వర్గాలపై స్టేషన్‌లో కేసులు నమోదైయ్యాయి. ఈమేరకు మతునికి భార్య లలిత ఫిర్యాదు చేశారు. వీరికి ఇద్దరు సంతానం కూతురు పరమేశ్వరి(9) కుమారుడు వినోద్‌కుమార్(7) ఉన్నారు. సంఘటనాస్థలాన్ని రాయచోటి డీఎస్పీ రామచంద్రరావు, కలకడ సీఐ శ్రీనివాసులు, ఎస్సై రామకష్ణారెడ్డిలు పరిశీలించారు.

## జిల్లాలో ఆరుగురు డిఎస్పీల బదిలీ

**కడప క్రైం, జూలై 31, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సబ్ డివిజన్ల పరిధిలలో పనిచేస్తున్న 96 మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకాతిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా వైఎస్ఆర్ జిల్లాలో పనిచేస్తున్న ఆరుగురు డిఎస్పీలను బదిలీ చేశారు. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం అటాచ్‌డ్ పిటిసిలో పనిచేస్తున్న హుస్సేన్‌పీరాను జమ్మలమడుగు డిఎస్పీగా బదిలీ చేశారు. అలాగే ఇన్‌టెలిజెన్స్ విభాగంతోపాటు తిరుపతి పిటిసిలో పనిచేస్తున్న బుక్క మురళి పులివెందుల డిఎస్పీగా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వినోద్‌కుమార్‌ను పోలీస్ హెడ్‌క్వార్టరన్స్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. రెండవ బెటాలియన్ ఏపిఎస్పీ డిఎస్పీగా పనిచేస్తున్న ఎం భక్తవత్సలంను ప్రొద్దుటూరు డిఎస్పీగా, ప్రొద్దుటూరులో పనిచేస్తున్న మురళీధర్‌ను పోలీస్ హెచ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాలన్నారు. అలాగే కడప డిటిసిలో పనిచేస్తున్న కె రవికుమార్‌ను ఆల్లగడ్డ డిఎస్పీగా బదిలీ చేస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశరు.

# అక్రమ కట్టడాలపై అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు

## టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతిపై విరుచుకుపడ్డ కౌన్సిలర్ ఇర్ఫాన్

## ఫిర్యాదు చేస్తే అధికారిపై విచారణ జరిపిస్తామన్న ఎమ్మెల్యే

## ఫోటోలపై క్లారిటీ ఇవ్వకపోతే చెట్టు క్రింద నుండి పాలన కొనసాగిస్తామన్న వైసీపీ కౌన్సిలర్లు

## కౌన్సిల్ సమావేశాన్ని చూసేందుకు ప్రజలకు అనుమతివ్వాలన్న ఎమ్మెల్యే




**ప్రొద్దుటూరు, జూలై 31, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఆస్థులలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి పాల్పడి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మున్సిపల్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్సీ ఆర్వీఎస్ రమేష్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఐదో వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి



మాట్లాడుతూ చైర్‌పర్సన్ భర్త నాగరాజు సమావేశంలో ఉండకూడదని బయటకు పంపించాలని కోరారు. దీంతో మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి కల్పించుకొని మహిళ చైర్‌పర్సన్ భర్త కాబట్టి ఉన్నాడన్నారు. ఏదైనా అభ్యంతరం ఉండే మహిళా కౌన్సిలర్ల భర్తలు ఎవరు ఉన్నా సమావేశ భవణంలో ఉన్న తమకు అభ్యంతరం లేదని తెలిపారు. ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ప్రజలకు ఎవరికైనా తిలకించాలనిపిస్తే అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. సామాన్య ప్రజలు వస్తే అభ్యంతరం లేదు కానీ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు వల్ల పొరపాటున ఘర్షణలు జరిగే అవకాశం ఉందని దీనిపై ఎమ్మెల్యే వరద ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం అధికారులు తయారుచేసిన అజెండాలోని 17అంశాలు మరియు కేబుల్ అజెండాను పాలకమండలి ఆమోదం కొరకు కౌన్సిల్ ముందు ఉంచారు. ప్రధానంగా 4వ అంశానికి చెందిన మున్సిపల్ కార్యాలయానికి సెక్యూరిటి సిబ్బంది రాత్రి ఇద్దరు, పగలు ఇద్దరూ కావాలని కౌన్సిల్ ముందు ఉంచరా రాత్రి ఒక్కరు, పగలు ఒక్కరు మాత్రమే కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అలాగే 13వ అంశానికి చెందిన 15లక్షల అంచనా వ్యయంతో కాలువలలోని పూడికతీత పనులను కౌన్సిల్ ఆమోదం లభించలేదు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక కోటి 20లక్షల గ్రాంట్ నిధులతో కాలువల పూడికతీత పనులకు కేబుల్ అజెండా ద్వారా కౌన్సిల్ ఆమోదం తెలిపిన కారణంగా 13వ అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. మిగిలిన 15అంశాలు మరియు టేబుల్ అజెండాలోని అంశాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సుచరిత మాట్లాడుతూ మున్సిపల్ కాలువలపై అక్రమంగా నిర్మాణాలు పూర్తి చేశారని తాను ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని అన్నారు. అక్కడ చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలలో భాగంగా ఎలాంటి నోటీసులు ఏమైనా ఇచ్చారని టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీశారు. అలాగే పదో వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి మాట్లాడుతూ శ్రీరాముల పేటలోని సాయినాథ్ కాంప్లెక్స్ అక్రమంగా నిర్మాణాలు జరిపిన అధికారులు పట్టించుకోకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అక్రమ నిర్మాణాలు తొలగించాలని లేదంటే తాను చైర్‌పర్సన్ పోడియం దగ్గరే బైఠాయిస్తానని అన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ మునీర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పేరుతో మైదుకూరు రోడ్డులో నిర్మించిన ఫుట్ పాత్ నిర్మాణం సంవత్సరం తిరగకముందే నాసిరకంగా నిర్మించడంతో కృంగిపోయిందని అన్నారు. 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతి అంతా ఇంతా కాదన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో పనిచేసే సమయంలో ఆయన లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారని పత్రికలలో వచ్చిందని వివరించారు. రాజకీయ నాయకుల ఇళ్ల దగ్గర ఉన్న ర్యాంపులను తొలగించడానికి ప్రయత్నిస్తే అడ్డుకుంటారని తెలిసి పట్టణంలోని ఇతర అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా చేసుకోవచ్చు అన్నది టౌన్ ప్లానింగ్ అధికారి ఉద్దేశం అని ఆరోపించారు. తక్షణమే టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే అవినీతి అధికారిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ తాము అభివృద్ధికి ఆటంకం కాదని స్థానిక ఎమ్మెల్యే వరద ఆదేశాలతో అక్రమ కట్టడాలు తొలగించడం మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ నిబంధనలకు లోబడి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వరద మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇటివల చైర్‌పర్సన్ ఛాంబర్‌లో జరుగుతున్న ఫోటోల తొలగింపు వివాదంలో నిబంధనలు తెలియజేస్తానన్న కమీషనర్ ఇంతవరకు తెలపలేదని మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్ ప్రశ్నించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని అసెంబ్లీలో కూడ రాజకీయ పార్టీలకు కేటాయించిన చాంభర్లలో ఆయా రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు పెట్టుకోవడం చూస్తున్నామని మరో వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. చైర్‌పర్సన్ ఛాంబర్‌లో వారి నాయకుల ఫోటోలు పెట్టుకోవడంలో అభ్యంతరం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఫోటోలు పెట్టకూడదన్న నిబంధనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. తక్షణమే తమకు నిబంధనలు తెలియజేయాలని లేదంటే మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆదేశానుసారం మున్సిపల్ ఆవరణలోని చెట్టు కింద నుండి పాలన కొనసాగిస్తామని ఎలాంటి పరిస్థితుల్లో ఛాంబర్‌లోకి రామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఎంఈ సాయికృష్ణ, డిఈలు దస్తగిరి, వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ అధికారి మునిరత్నం మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో సిఐల బదిలీలు

**కడప క్రైం, జూలై 31, ప్రభాతవార్త**

కర్నూలు రేంజ్ పరిధిలో వైఎస్ఆర్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న సిఐలను బదిలీ చేస్తూ డిఐజి కోయప్రవీణ్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశరు. వారి వివరాలు బి. రామకృష్ణను కర్నూలు ఎస్‌హెచ్‌ఆర్‌పి నుండి కడప ఒన్‌టౌన్ పిఎస్‌కు, సి భాస్కర్‌రెడ్డి కడప ఒన్‌టౌన్ పిఎస్ నుండి విఆర్ ఎస్పీ కడపకు, ఎస్ తేజమూర్తిని ఆదోని ఒన్‌టౌనన పిఎస్ నుండి కడప చిన్నచౌకు పిఎస్‌కు, పి. నరసింహారెడ్డిని చిన్నచౌకు పిఎస్ నుండి విఆర్‌ఎస్‌పి కడపకు, కె.శ్రీనివాసనాయక్‌ను సిసిఎస్‌కడప నుండి ఆలూరు పిఎస్ కర్నూలుకు, పి.రామాంజులును ఖాజీపేట పిఎస్ నుండి మంత్రాలయం సర్కిల్‌కు, జె.శివశంకర్ విఆర్ కడప నుండి మైదుకూరు రూరల్‌కు, ఎం.శ్రీనాథ్‌రెడ్డి మైదుకూరు రూరల్ నుండి విఆర్ ఎస్పీ కడపకు, పి. నరేష్‌బాబును విఆర్ అన్నమయ్య నుండి ఎర్రగుంట్ల పిఎస్‌కు, ఆర్ ఈశ్వరయ్యను ఎర్రగుంట్ల పిఎస్ నుండి విఆర్ ఎస్పీ కడపకు బదిలీ చేశారు.




# గడువు ముగిసిందా?



ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అనో, ముందే కొనిపెట్టేసుకుంటే నయం అని బ్యూటీ ఉత్పత్తులు స్టాక్ పెట్టుకుంటూ ఉంటాం కదా! కొన్ని సార్లు ఎక్కడో పెట్టి మర్చిపోతాం. తీరా చూసుకునే సరికి ఎక్స్‌పైరీ అవుతుంటాయి. ఇలాంటి అనుభవం మీకు అయిందా? అంతంత డబ్బు పోసి కొంటాం. పడేయాలంటే మనసు బాధపడుతుంది కదా! పోనీ ఇలా వాడేద్దాం.

- స్కిన్ కేర్ రొటీన్ మొదలయ్యేదే క్లెన్సర్‌తో కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదూ! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదూ! దాన్ని ఇతర వస్తువుల శుభ్రతకి వాడొచ్చని తెలుసా? మేకప్ బ్రష్‌లు, ట్యాప్‌లను దీంతో క్లీన్ చేస్తే సరి. జిడ్డు వదలడమే కాదు, తెలిగ్గా శుభ్రమవుతాయి.
- మాయిశ్చరైజర్‌ని అయితే పాదాలు, మోకాళ్లు మోచేతులకు వాడొచ్చు. ముఖంతో పోలిస్తే అక్కడి చర్మం కాస్త మందంగా ఉంటుంది. కాబట్టి, తట్టుకుంటుంది. అయినా రిస్క్ తీసుకోలేమంటారా? అయితే హ్యాండు బ్యాగుల శుభ్రతకు వాడేయండి. మెత్తని వస్త్రంపై కొద్దిమొత్తంలో మాయిశ్చరైజర్ తీసుకొని, దాంతోపైన తుడిస్తే సరి. మెరుపు కోల్పోవు. అయితే లెదర్ బ్యాగులు.. ముదురు రంగులవి శుభ్రం చేసేప్పుడు జాగ్రత్త. కాస్త రంగు మారే అవకాశముంది.
- టోనర్లు సాధారణంగా కాస్త పెద్ద బాటిల్‌లోనే వస్తుంటాయి. ఆన్‌లైన్ షాపింగులోనేమో తేదీ చెక్ చేసుకునే వీలుండదు. పొరపాటున వచ్చాకా చెక్ చేసుకోలేదో.. అది పూర్తయ్యేలోపు గడువు ముగిసే దాఖలాలెన్నో. అదికాకపోయినా కొన్నిసార్లు చర్మతీరుకు సరిపడకపోవచ్చు. దాంతో పక్కన పెట్టేస్తాం. అదీ వృథానేగా! వాటితో అద్దం ఫర్నీచర్, షూ, చెక్క వస్తువులు తుడిచి చూడండి. మెరవడం ఖాయం.
- ఫ్లేవర్ నచ్చిందని ఒకటి, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని బ్యాగులోకొకటి..ఇలా ఎక్కువ కొనేవాటిల్లోలిప్‌బామ్ ఒకటి. ఇది సరిపడకపోయినా, ఎక్స్‌పైరీ అయినా బాధపడనక్కర్లేదు. గోళ్ల పక్కన చర్మం తరచూ పొడిబారడం, కాళ్ల పగుళ్ల లాంటి సమస్యలున్నాయా? వాటికి వాడిస్తే సరి. సమస్యా తీరుతుంది. డబ్బు వృథా అయిదన్న బాధా ఉండదు.

# అతని విజయంలో ఆమె..

క్రికెట్ చూసేటప్పుడు కొంతమందికి కొన్ని సెంటిమెంట్లు ఉంటాయి. ఈ కుర్చీలో కూర్చొని చూస్తే ఇండియా గెలుస్తుం దని.. నడిస్తే ప్రత్యర్థి జట్టు వికెట్ పడుతుందని.. ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో నమ్మకం ఉంటుంది. అలాగే తానూ ఓ సెంటిమెంట్‌ను నమ్ముతానంటోంది హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ సతీమణి రితికా సజ్దే. గ్యాలరీలో కూర్చొని తన భర్తను అనుక్షణం ఛీర్ చేసే ఆమె. ప్రతి మ్యాచ్‌లోనూ ఫింగర్స్ క్రాస్‌డ్ (చూపుడు వేలు, మధ్య వేలిని క్రిస్క్రాస్‌గా పెట్టడం)' పొజిషన్ పెడతానంటూ ఇటీవలే ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది. 'మ్యాచ్ ఆద్యంతం క్రాస్‌డ్ ఫింగర్స్‌తోనే కూర్చుంటుందని, ఇదే తనకు కలిసొస్తుంద'ని రోహిత్ కూడా తన భార్యను ఆకాశానికెత్తేశాడు. ఇలా ఈ ఒక్క విషయంలోనే కాదు.. అర్ధాంగిగా రోహిత్ జీవితంలో సగ భాగమైన రితిక.. తన పర్సనల్ మేనేజర్‌గా కెరీర్‌లోనూ సగ భాగమైంది.

**యువీ కలిపాడు!......** రోహిత్‌శర్మ.. మైదానంలో హిట్‌మ్యాన్‌గానే మనకు తెలుసు! సైలెంట్‌గా సిక్సులు, ఫోర్లు బాదే కూల్ కెప్టెన్‌గానే మనం ఇతడిని చూశాం కానీ తెర వెనుక తన భర్త ఓ రొమాంటిక్ ప్రేమికుడు అంటోంది రితిక. పెళ్లికి ముందు నుంచే ఓ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థను నడుపుతోన్న ఆమె.. యువరాజ్ సింగ్, విరాట్ కోహ్లీ.. వంటి క్రికెటర్లకు మేనేజర్‌గానూ వ్యవహరించింది. ఇలా యువీకి మేనేజర్‌గా వ్యవహరిస్తోన్న సమయంలోనే రోహిత్‌ను కలుసుకున్నట్లు ఓ సందర్భంలో పంచుకుంది మిసెస్ రోహిత్. యువికి మేనేజర్‌గా వ్యవహరించే సమయంలో ఇద్దరం కలిసి పలు మీటింగ్‌లకు హాజరయ్యే వాళ్లం. తను నన్ను ఓసోదరిలా భావించేవాడు. అలా ఓ ఈవెంట్లో పాల్గొన్న మాకు రోహిత్ కలిశాడు. అప్పుడే నేను, రోహిత్ ఒకరినొకరం చూసుకున్నాం. ఆపై తనకు మేనేజర్‌గా మారాను. క్రమంగా మా మధ్య అనుబంధం బలపడింది. ఒకరి మనసులో ఒకరం ఉన్నామని తెలుసుకున్నాక.. ఒకరినొకరం విడిచి ఉండలేకపోయాం. ముంబయిలోని ఓ స్పోర్ట్స్ క్లబ్‌లో రోహిత్ నాకు రొమాంటిక్‌గా ప్రపోజ్ చేసిన ఆ క్షణం నేను మర్చిపోలేను. ఇక మా ప్రేమకు పెద్దల ఆశీర్వాదం కూడా తోడవడంతో 2015లో మా పెళ్లి జరిగింది. అంటూ తన క్యూట్ ప్రేమకథను పంచుకుంది రితిక. ఈ అందాల జంటకు ప్రస్తుతం సమైరా అనే ఐదేళ్ల పాప ఉంది.

**భార్యగా.. మేనేజర్‌గా...** క్రికెట్ అంటే ఎప్పుడూ ఏదో ఒక మ్యాచ్ ఉండనే ఉంటుంది. మ్యాచ్‌ల కోసం దేశవిదేశాలకూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఇంటిని మిస్సవుతుంటారు చాలామంది క్రికెటర్లు. కానీ తాము ఇందుకు మినహాయింపు అంటున్నారు రోహిత్–రితిక. ఎందుకంటే భార్యగా రోహిత్ జీవితంలో సగ భాగమైన ఆమె.. అతడికి పర్సనల్ స్పోర్ట్స్ మేనేజర్‌గా వ్యవహరిస్తూ కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు, ప్రకటనలు, ఇతర విషయాలన్నీ రితికే దగ్గరుండి చూసుకుంటోంది. అందుకే తమ మధ్య ఉండే ప్రేమే కాదు. కెరీర్ కూడా తమ అనుబంధాన్ని మరింత దృఢం చేస్తుందంటున్నారీ లవ్లీ కపుల్.



**తనే నా లక్కీ ఛార్మ్...** ఇక ఎక్కడ మ్యాచ్ జరిగినా తన భర్తతో కలిసి అక్కడ వాలిపోతూ.. గ్యాలరీలో కూర్చొని తన భర్తను ఛీర్ చేస్తుంటుంది మిసెస్ రోహిత్. అంతేకాదు.. తన భర్త ప్రతి మ్యాచ్‌లోనూ రాణించాలని, జట్టు గెలవాలనికోరుకుంటూ.. ఓ సెంటిమెంట్‌ను కూడా ఫాలో అయిపోతుందట రితిక. ఇటీవలే 'కపిల్ శర్మ షో'లో పాల్గొన్న రోహిత్ తన భార్య సెంటిమెంట్ గురించి మరోసారి చెప్పుకొచ్చాడు. సిక్సులు కొడుతూ తమ గర్ల్‌ఫ్రెండ్స్‌ని ఇంప్రెస్ చేయొద్దని ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు అప్పుడప్పుడూ అడుగుతుంటారు. అవును.. ఇలాంటి సరదా విషయాలు కూడా అప్పుడప్పుడూ మా డ్రెస్సింగ్ రూమ్‌లో చర్చకొస్తాయి. ఆ సమయంలో వాళ్లతో నేను ఒక్కటే చెప్పా. నేను కొట్టే ప్రతి షాట్ వెనుక నా భార్య రితిక ప్రోత్సాహం, స్ఫూర్తి ఉన్నాయి. నేను రాణించాలని, భారత్ గెలవాలనే తాను



ఎప్పుడూ కోరుకుంటుంది. అందుకే మ్యాచ్ ఆద్యంతం ఫింగర్స్ క్రాస్ పెట్టి కూర్చుంటుంది. తనే నా అదృష్ట దేవత. అంటూ తన భార్యను ఆకాశానికెత్తేశాడీ హిట్‌మ్యాన్. ఇటీవలే టి 20 ప్రపంచకప్ గెలిచిన సమయంలోనూ తన భర్తను ఛీర్ చేసిన ఈ క్రికెట్ లవర్.. ఆ మ్యాచ్‌లోనూ రితిక చేతివేళ్లు క్రిస్ క్రాస్‌గా పెట్టి కూర్చుందని, అందువల్లే టీమిండియా విజయం సాధించిందంటూ ఫ్యాన్స్ అంతా ఆమెకు ధన్యావాదాలు చెబుతున్నారు.

**రో.. నిన్ను చూసి గర్వపడుతున్నా...** ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉన్నట్లే.. మన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోన్న ఆయన ఇష్టసఖి రితిక తన భర్త కెప్టెన్సీలో టి20 ప్రపంచకప్ రావడంతో ఉప్పొంగిపోతోంది. ఆ క్షణం భావోద్వేగంతో నిండిపోయిన రోహిత్ ఫొటోల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె. గర్వంగా ఉందంటూ మురిసిపోయింది. 'రో... ఈ కప్ నీకు ఎంత విలువైందో నాకు తెలుసు! ఈ ఫార్మాట్, కప్, జట్టు, వీటన్నింటి కోసం నువ్వెంత పరితపించావో నేను చూశాను. ముఖ్యంగా గత కొన్ని నెలలుగా నువ్వు పడ్డ శ్రమకు ప్రతిఫలమిది! ఆఖరికి నువ్వు కన్న కల ఇలా సాక్షాత్కారమవు తుంటే అది చూసి నా మనసు ఉప్పొంగింది నీ జర్నీ స్ఫూర్తిదాయకం! నువ్వు సాధించిన విజయాలు చూసి ఓ భార్యగా గర్వపడుతున్నా. అదే సమయంలో టి 20 ఫార్మాట్ నుంచి రిటైర్డ్ అవడం అంతే బాధగా ఉంది. అవ్యూ సో మచ్ డియర్! అంటూ ఎమోషనల్ అయింది రితిక. ప్రపంచకప్ మ్యాచ్ ముగిశాక స్టేడియంలో తన భార్య రితిక, కూతురు సమైరాతో కలిసి సరదాగా గడిపాడు రోహిత్. ఆ ఫొటోలు, వీడియోలు కూడా ఈ జంట అన్యోన్య దాంపత్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచాయని చెప్పచ్చు.



# గ్లాసుని మడత పెట్టేద్దాం..

**బయటకు వెళ్లినప్పుడు టీ,** మంచి నీళ్లు తాగడానికి ప్లాస్టిక్ గ్లాసులు వాడుతుంటాం. అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ప్రమాదం అని తెలిసినా ప్రత్యామ్నాయం లేక వాటిపైనే ఆధారపడుతుంటాం. అయితే ఇక నుంచీ అలా రాజీ పడాల్సిన అవసరం లేదేమో! ఎందుకంటే మార్కెట్లోకి కొత్తగా వచ్చిన 'స్టెయిన్‌లెస్ స్టీల్ ఫోల్డింగ్ కొలాప్సబుల్ కప్పులు' మన అవసరానికి అనుగుణంగా మారుతుంటాయి. చూడ్డానికి చిన్న కాయిన్‌లా జేబులో ఇమిడిపోయే ఈ పరికరాన్ని టీ తాగాలనుకున్నప్పుడు స్టీల్ కప్పులా మార్చుకోవచ్చు. పనైన తర్వాత.. మడతపెట్టి జేబులో ఉంచుకోవచ్చు. వ్యర్థాల సమస్య ఉండదు. ఆరోగ్యానికి మంచిది.

# కురులకు గుడ్డు



**నిగనిగ లాడే నల్లటి వాలు** కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలనునిర్జీవంగా మార్చే స్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్ ప్యాక్‌నుప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన–1, తేనె–ఒక చెంచా, ఆలివ్ ఆయిల్– ఒక చెంచా, ఆముదం నూనె– ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్– ఒక చెంచా,

**తయారీ :** ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచు కుంటే సరి. నిగనిగలాడే కురులు

# చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదీనా ఆకులు వేస్తే విరగవు.

# అనాస సొగసులు

అనాసపండు పైన గరగరలాడితేనేం.. లోపలి గుజ్జు అద్భుతం కదూ! ఆ రుచీ పరిమళాల గురించి చెప్పడానికి మాటలు చాలవు. అంత గరుకైన అనాసను ఎంత సొగసుగా చిత్రిక పట్టారో, ఎన్ని చిత్రాలు చేశారో చూడండి!



















# దైవం

ఆధ్యాత్మికం



ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనిపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతున్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్న మాట అన్నాడు.

# కిచెన్‌లో సహజసిద్ధమైన క్లీనర్లు..

కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు..ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే? ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెడంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించవచ్చంట ఎన్నారు. ఇంతకీ, ఏంటవి? రండి తెలుసుకుందాం..

కిచెన్ సింక్, ప్లాట్‌పామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని అమ్లగుణాలు సహకరిస్తాయి.

వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపు కోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయి నప్పుడు. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయోజనం ఉంటుంది. బేకింగ్ సోడా, నీళ్ల కలిపి పేస్ట్‌లా తయారుచేసు కోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు..దుర్వాసనలూ మాయమవుతాయి. కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది. అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది. పాత్రలు మాడి పోయినా,. వాటిపై జిడ్డు మరకలైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగేఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి. గాలి తగలడంవల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి. బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన్ క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్..వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు.

# గంటల తరబడి కూర్చోవద్దు..

ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు. ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవు తాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పని చేస్తాయి.



నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్లు తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, నడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా

# పనుల్లో అధికారుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి



మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :

పనులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష వైఖరి విడనాడాలని కౌన్సిల్‌మీట్‌లో పలువురు కౌన్సిలర్లు అధికారులపై ధజమెత్తారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కౌన్సిలర్లు ఖాజా, ఫర్జానారఫి, మెబీనాలు మాట్లాడుతూ పనులు చేపట్టడంలో అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తుప్పుపట్టిన వాహనాలను వేలం వేసేందుకు కూడా తక్కువ ధరకే కోడ్ చేయడం వల్ల మున్సిపాలిటికి అపారనష్టం అన్నారు. వేలంపాటలను రద్దు చేయాలన్నారు. అదే విధంగా పనుల నిర్మాణంలో కూడా నాణ్యత లేదని కౌన్సిలర్లు ఇంజనీరింగ్ అధికారులపై ధ్వజమెత్తారు. సాధారణ నిధులు అధిక మొత్తంలో ఖర్చు చేయకుండా అన్ని వార్డుల్లో పనులు చేపట్టాలన్నారు. కౌన్సిలర్ తులసీ రామక్రిష్ణ మాట్లాడుతూ తమ వార్డులో తాగునీరులో మురుగునీరు కలుషితం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీనివల్ల ప్రజలు అంటువ్యాధులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. చెత్తబండి వార్డులో సక్రమంగా రావడం లేదన్నారు. వైస్ చైర్మెన్ నూర్‌అజాం మాట్లాడుతూ బాహుదా కాలువ చుట్టూ ట్రెంచ్‌వేసి పరిరక్షించాలన్నారు. కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ పురాతనం లాంటి కాలువలు ఉండడం వల్ల మురుగునీరు అంతా రోడ్లుపైకి ప్రవహిస్తొందన్నారు. దీంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. 22వ వార్డులో ఆర్‌ఒప్లాంటు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ మెబీనా కోరారు. అజెండాల్లో పేర్కొన్న 52అంశాల్లో 17వ అంశం తప్పా మిగతావి అన్ని ఆమోదమని కౌన్సిలరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా పలు గ్రామాల్లో గంగమ్మజాతర

రామసముద్రం, జులై 31 ప్రభాతవార్త :



మండల కేంద్రం, పలు గ్రామాల్లో వైభవంగా గంగజాతరలు ఘనంగా నిర్వహించారు. కేంద్రంలోని వాల్మీకి వీధిలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకివీధిలో వెలసిన తిరుపతి గంగమ్మకు, దుర్గాలమ్మలకు కాలనీవాసులు భక్తిశ్రద్దలతో బోణాలు సమర్పించారు. అలాగే గుంతలపేట గ్రామ సమీపంలో వెలిసిన చౌడేశ్వరీదేవి, ఎం.కొత్తూరు గ్రామంలో వెలసిన తిరుపతి గంగమకు పట్టుచీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించారు. ప్రతి ఇంటా మహిళలు మంగళహారతులు పట్టారు. పురువీదుల్లోని ప్రాంతాల్లో విద్యుత్, దీపాలు, అమ్మవారి ప్లెక్సీలు విద్యుత్ దీపాలతో కళకలలాడాయి. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

### ఆర్‌ఆర్‌ఆర్ అధ్యక్షులు ద్వారకనాథ్

కురబలకోట, జులై 31 ప్రభాతవార్త :



క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆర్‌ఆర్‌ఆర్ ఎద్యుకేషనల్ అకాడమి ప్రెసిడెంట్ నాదెళ్ళ ద్వారకనాథ్ హితవు పలికారు. బుధవారం మిట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను జ్యోతి ప్రజ్వళనచేసి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్‌షిప్‌లు పొందవచ్చునన్నారు. పరిశోధనా నరంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. నూతన సాంకేతికపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన

కురబలకోట, జులై 31 ప్రభాతవార్త :



ఉన్నత విద్యాప్రమాణాలతోన కూడిన విద్యాబోధన కల్పిస్తామని ఇంజనీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని విశ్వం విద్యాసంస్థల అధినేత ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేఎన్‌టియు అనంతపురం ఐక్యూఎంసి డైరెక్టర్ జీవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐఐటి, ఎన్ఐటికి దీటుగా అటానమస్ కళాశాలలో సౌకర్యాలు ఉన్నాయని, సెమిస్టర్ క్రెడిట్‌పాయింట్స్ పెరుగాతాయన్నారు. వారంతంలో ప్లేస్‌మెంటు ప్రోగ్రాం నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బంది కరంగా ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మదనపల్లె డిఎస్‌పిగా దర్బార్‌కొండయ్యనాయుడు

మదనపల్లెక్రైం, జులై 30 ప్రభాతవార్త :

మదనపల్లె డిఎస్‌పిగా దర్బార్ కొండయ్యనాయుడును నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్థుత డిఎస్‌పిగా పనిచేస్తున్న ప్రసాద్‌రెడ్డిని పోలీస్‌హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ చేయగా, డిఎస్‌పి వెయిటింగ్‌లో వున్న దర్బార్ కొండయ్యనాయుడుని మదనపల్లె డిఎస్‌పిగా బదిలీ చేశారు.

## ఇంటివద్దనే ఫించన్లు పంపిణీ : ఎంపిడిఓ

కురబలకోట, జులై 31 ప్రభాతవార్త :

ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు లబ్దిదారులకు నేడు గురువారం ఇండ్లవద్దనే పంపిణీ చేస్తామని కురబలకోట ఎంపిడిఓ హరనారాయణ తెలిపారు. లబ్దిదారులు ఇండ్లవద్దనే ఉండాలని సచివాలయ సిబ్బంది ఫించన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలో అన్ని రకాల ఫించన్లు 6512మంది గానూ రూ.2.80కోట్లును ప్రభుత్వం పంపిణీ చేయనన్నదని ఎంపిడిఓ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ 100 శాతం పూర్తి చేయాలి

నందలూరు, జులై 31, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ఎన్టీఆర్ భరోసా పింఛను 1వ తేదీనే 100 శాతం పూర్తి చేయాలి అని మండల అభివృద్ధి అధికారి(ఎంపిడిఓ) ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 పంచాయతీ లలో గల సచివాలయ సిబ్బంది పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ పరిధిలో గల అర్హులకు పింఛను అందేలా చూడవలసిన బాధ్యత ఆ సచివాలయ సిబ్బందే అని ఆయన అన్నారు. 1,2 తేదీలలో ఎవరు సెలవులు పెట్టరాదు అని సూచించారు. పింఛను పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలి. అవసరం అయిన చోట్ల రెవెన్యూ సిబ్బందిని కూడా వాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలకు ప్రతి అధికారి భాగస్వామ్యం అయి ముందుకుపోవాలన్నారు.

## ట్రాన్సుకో ఈఈగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌రెడ్డి

పీలేరు, జులై 31 ప్రభాతవార్త:



పీలేరు డివిజన్ ట్రాన్సుకో ఈఈగా వై.చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ కార్యాలయంలో ఆయనకు ఆశాఖ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఇక్కడి ఎగ్జిగూటివ్ ఇంజినీరుగా పనిచేస్తున్న ఎం. మునిచంద్ర చిత్తూరుకు బదిలీ అయ్యారు. బదిలీపై కొత్తగా వచ్చిన ఈఈకి ప్రస్తుత ఈఈ మునిచంద్ర పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా ఆహ్వానించి బాధ్యతలు అప్పగించారు. అనంతరం పీలేరు డివిజన్ ట్రాన్సుకో ఏడీఈలు శివయ్య, సుధాకర్, ఉద్యోగులు సిబ్బందితో పాటు పుంగనూరు డివిజన్ ఏడీఈ రవి, రాయచోటి డివిజన్ ఉద్యోగులు కలిసి పూలమాలలు, పుష్పగుచ్చాలు, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ట్రాన్సుకో ఎస్ఎం రఫీ, గురుశంకర్, పురుషోత్తం, ఏఈ టెక్నికల్ కామాక్షి, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

పీలేరు, జులై 31 ప్రభాతవార్త:

12 లక్షలు దాటిన జనసేన పార్టీ సభ్యత్వాలు 4వ విడత జనసేన క్రియా శీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞానికి ప్రజల నుంచి బహత్కర స్పందన ప్రజల అభిమానం చూసి ఆగస్టు 5 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు విషయాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పొడిగించడం జరిగిందని జనసే పార్టీ పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్ వెల్లడించారు. బుధవారం వాల్మీకిపురంలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మహాయజ్ఞం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోదలచిన వారు రూ.500లు ఫోటో, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరుతో వచ్చి ఈ శిబిరం వద్ద జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు చేసుకుని వెసులుబాటును కల్పించడం జరిగింది. ఈసభ్యత్వ నమోదు చేసుకున్న వాళ్లకి రూ.5లక్షలు డెత్ ఇన్సూరెన్సు రూ.50వేలు వరకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ అలాగే రాబోవు రోజుల్లో క్రియాశీల సభ్యత్వం ఉన్న వాళ్లకు జనసేన పార్టీ కమిటీల్లో ఉన్నత స్థానాన్ని కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్ తెలియజేశారు. ఆగస్టు 5వ తేదీ వరకు వాల్మీకిపురం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిరోజు శిబిరం ఏర్పాటుచేసి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని దీనికి ప్రజలందరూ కూడా సహకరించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐటీసీఎం కోఆర్డినేటర్ శ్రీకాంత్ శేషాద్రి, జనసేన పార్టీ నాయకులు మహేష్, ప్రభాకర్, ఆసిఫ్‌బాషా, బాలు, జావిద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నీటి పథకం ప్రయివేటు వ్యక్తుల స్వాధీనం

### తాగునీటికి నోచుకోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు



పీలేరు, జులై 31 ప్రభాతవార్త:

కొత్తపల్లె కాలనీ( వెంకటాద్రి ఇళ్ళ) నందు తాగునీటి నీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో నేడు బాస్ జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, జిల్లా నాయకులు ముల్లంగి కష్ణయ్యలు కాలనీలో ప్రభుత్వం వేసిన తాగునీటి బోర్లను సందర్శించారు. ఈసందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని ముదుపుల వేముల పంచాయతీ కొత్తపల్లెకాలనీ నందు జలజీవన్ మిషన్ పథకం కింద ప్రభుత్వ నిధులతో 2021-22వ సంవత్సర కాలంలో రూ.2లక్షల89వేల వ్యయంతో తాగునీటి బోరు వేశారు. ఆబోరులో కాలనీవాసులకు సరిపడా నీరు రాకపోవడంతో ఇదే కాలనీలో మరొక చోట బోరు వేయడంతో పుష్కలంగా భారీ మోతాదుతో నీరు రావడంతో కాలనీ వాసులు సంతోషపడ్డారు. ఆబోరును అగ్రవర్ణానికి చెందిన గంగిరెడ్డి అనే వ్యక్తి తన ఇంటికే పరిమితం చేసుకోవడంతో ఆసంతోషం కాలనీవాసులకు అడియాసగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంగిరెడ్డి అనే వ్యక్తి దయ తలచి నీరు ఇస్తే కానీ కాలనీవాసులకు దాహం తీరే పరిస్థితి నెలకొందని ఈ సమస్యపై కాలనీ వాసులు పలుమార్లు ప్రభుత్వ అధికారుల దష్టికి తీసుకెళ్లినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకర విషయమని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరించి వారి దాహం తీర్చాలని లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తామని శ్రీనివాసులు హెచ్చరించారు.

## క్రీడలతో అంతర్జాతీయ ప్రఖ్యాతి

రైల్వేకోడూరు, జులై 31, ప్రభాతవార్త:

క్రీడలతో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి సంపాదించుకోవచ్చని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని గౌరీ శంకర్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ద్వారా రైల్వేకోడూరు ఎస్‌పికే స్పోర్ట్స్ అకాడమీ నుంచి విద్యార్థులు క్రీడలలో పాల్గొని ఉన్నత ప్రశంసా పత్రాలతో విజయం సాధించారని ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి జనసేన నాయకులు టీ నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో విద్యార్థులు క్రీడలతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అదే విధంగా వివిధ రకాల ఉద్యోగాలకు క్రీడలు దోహదపడతాయని బాల్య దశ నుంచే విద్యార్థులు పూర్తిస్థాయిలో క్రీడలు పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ ఎస్ వి కే స్పోర్ట్స్ మాస్టర్ శివాజీ కొండేటి వెంకటరమణ కోక్కంటి మహేష్, భూమి రెడ్డి, గౌరీ శంకర్ పాఠశాల అధినేత గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను, ముక్కా సాయి వికాస్ రెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



## జగన్ ప్రభుత్వం.. చంద్రబాబు ప్రభుత్వం దొందూ దొందే..!!

వేంపల్లె, జులై 31, ప్రభాతవార్త :



అప్పులు చేయడంలో జగన్ ప్రభుత్వానికి, చంద్రబాబు ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని, దొందూ.. దొందేనని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నేత ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం ఆర్థిక అరాచకత్వానికి పాల్పడి అందినకాడల్లా అప్పుతెచ్చి రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిందని, టీడీపీ కూటమి పార్టీలు కోడై కూశాయని తెలిపారు. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం అదే పనిచేస్తోందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 48రోజులైందని, ఈ 48రోజుల్లోనే రూ.12వేల కోట్లు అప్పులు చేశారన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి 48 రోజులైనా రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశపెట్టకపోవడం శోచనీయం అన్నారు. ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ మానస పథకం అని, కొన్ని లక్షల మందికి ప్రాణభిక్ష పెట్టిందన్నారు. ఈ పథకాన్ని రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే విరమించుకోవాలన్నారు. 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న రూ.2500 కోట్లు ఆరోగ్యశ్రీ బిల్లులను వెంటనే చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## జీవన ఎరువుల వినియోగంతో అధిక లాభాలు

వేంపల్లె, జులై 31, ప్రభాతవార్త :



పంటలకు జీవన, సేంద్రీయ ఎరువుల వినియోగంతో అధిక లాభాలు ఉన్నాయని నవభారత్ ఫెర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ బి. కృష్ణమూర్తి అన్నారు. వేంపల్లె మండలంలోని నందిపల్లె, కత్తులూరు గ్రామాల్లో బుధవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సేంద్రీయ, జీవన ఎరువులను ఉపయోగించడం వల్ల పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కృష్ణమూర్తి, సురేష్, గంగాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## పులివెందుల డీఎస్పీగా మురళినాయక్

### - హెడ్ ఆఫీస్‌కు బదిలీ అయిన డీఎస్పీ వినోద్‌కుమార్

పులివెందుల, జులై 31, ప్రభాతవార్త :

పులివెందుల డీఎస్పీగా సాకే మురళినాయక్‌ను నియమిస్తున్నట్లు డీఐజీ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్ హెడ్‌ఆఫీస్ నందు రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. డీఎస్పీగా వస్తున్న మురళినాయక్ చిత్తూరు పీటీసీ నందు విధులు నిర్వహిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో డీఎస్పీగా మురళినాయక్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## ప్రకృతి వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత



తొండూరు, జులై 31, ప్రభాతవార్త :

ప్రకృతి వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఏపీవో లావణ్య అన్నారు. తొండూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉమ్మడి వనరుల పరిరక్షణ.. వాటి అభివృద్ధి అనే కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించిన వనరుల మీద గ్రామస్థులకు అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా ఉమ్మడి వనరుల పరిరక్షణ, వాటి అభివృద్ధి సంస్థ కృషి చేస్తోందన్నారు. ప్రకృతి బాగుంటేనే మనిషి బాగుంటాడని, వీటిని కాపాడుకునే బాధ్యత మనందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగలో బెట్ట నివారణ

నిమ్మనపల్లె, జులై 31 ప్రభాతవార్త:

నిమ్మనపల్లె మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌కు గానూ వేరుశెనగ 820 ఎకరాల్లో సాగు అయ్యిందని వ్యవసాయ అధికారి మురళీ మోహన్ తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం వేరుశెనగ పంట ఎండకు గురైందని ఒక లీటర్ నీటిలో 20గ్రాముల యూరియా కలిపి పిచకారి చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## చిరుద్యోగుల బిడ్డ ఓ ఆణిముత్యం

### సివిల్స్ రాణించాలని తమ ధ్యేయం

నిమ్మనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



ఇటీవల ట్రిబుల్‌ఐటిలో కడప జిల్లా ఇడపుల పాయలో ప్రవేశం పొంది. ఆగస్టు మొదటి తేదీన తరగతులకు హాజరుకాబోయే శ్రావ్య అన్నారు. నిమ్మనపల్లె మండలం గంగాపురంపల్లెకు చెందిన చెంజి శివకుమార్, పర్వీన్ దంపతులకు ఏకైక సంతానం శ్రావ్య నిమ్మనపల్లె తెలుగు జడ్పిహైస్కూల్‌లో పదవ తరగతిలో 568మార్కులు పొందింది. వీరి తల్లి గంగాపురంలో అంగన్‌వాడీ కార్యకర్తకాగా తండ్రి ఉపాధి హామీ పథకంలో మదనపల్లెలో కంప్యూటర్ ఆపరేటర్. ఇడుపుల పాయలో మంచి క్రమశిక్షణతో ఉండి పట్టుదలగా చదవాలని తమ కోర్కెగా తల్లిదండ్రులు తెలిపారు.

## హౌసింగ్‌పనులు వందరోజుల్లో పూర్తి చేయండి



పెద్దమండ్యం జులై 31 ప్రభాతవార్త

హౌసింగ్‌లో పనుల్లో జాప్యంలేకుండా వందరోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కలెక్టర్‌గారి ఉత్తర్వుల మేరకు హౌసింగ్ స్పెషల్‌ఆఫీసర్ ఆర్‌డబ్యూఎస్ డీఈ శ్రీహరి మండలస్థాయి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వారివారి గ్రామాల్లో హౌసింగ్ లబ్ధిదారులకు పనులను వందరోజుల్లో పూర్చిచేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తిఅయిన బిల్లులు తక్షణమే వారిఖాతాల్లోకి జమచేస్తామన్నారు. అలాగే 2014 నుండి 19 వరకూ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో పెండింగ్ పనులను పూర్తి చేస్తే బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బందిచే నేడు పంపిణీ చేసే ఎన్టీఆర్‌భరోసా పెంక్షన్‌లను ఉదయం 6గంటలకే ప్రారంబించాలని వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటరమణయ్య, హౌసింగ్ ఏఈ సందీప్‌కుమార్, వెల్‌పేర్ అసిస్టెంట్లు, విఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును బుధవారం విజయవాడ సచివాలయంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలు సిఎం దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. తెలుగుయువత ఆధ్వర్యంలో చేపట్టాల్సిన వివిధ పనుల గురించి సిఎంకు విజ్ఞప్తి చేసనట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుయువతను చైతన్య పరచి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రోహిత్ పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

### రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి సమ్మేళనం మూడవరోజు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై మూడు రోజులు పాటు చర్చలు జరిగాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మూడు నల్లవ్యవసాయ చట్టాలతో పాటు విద్యుత్ బిల్లులు తెచ్చి రైతాంగానికి తీవ్ర నష్టం చేశారన్నారు. ఈ బిల్లులు అమలైతే వ్యవసాయ రంగం మొత్తం కార్పొరేట్ వశం అయిపోతుందన్నారు. ప్రతి ఏడాది వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపు తగ్గిస్తున్నారన్నారు. ఆగస్టు 5న రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ సమస్యలపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద చేపట్టే ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కెవి.ప్రసాద్, జగన్నాధం, రామచంద్రయ్య, కాటమయ్య, రామానాయుడు, మల్లికార్జున, జమలయ్య, పెంచలయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, మహేష్, జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు తొలగింపు

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట ఇందిరమ్మ కాలనీకి సమీపంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగించారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆ ప్రాంతాన్ని సందర్శించినపుడు స్థానికులు అక్రమ నిర్మాణాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా వెంటనే ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులను ఆదేశించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు.

## విద్యతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, జులై 31 ప్రభాతవార్త :



విద్యతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో బిటెక్ నూతన విద్యార్థులకు ఓరియేంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో అంకితభావంతో మెలిగి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషచేయాలన్నారు. కళాశాలకు ప్రత్యేక అటానమస్ హోదా రావడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అవసరాలకు అనుగుణంగా ఇంటర్‌షిప్, ఆన్‌లైన్ ప్రాసెస్, నెప్‌టెల్ కోర్సులు చేయాలని కోరారు. కళాశాల డీన్ డాక్టర్ వివిఎన్.భాస్కర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ఆవశ్యకతను తెలియజేశారు. హెచ్‌ఒడి డాక్టర్ విజయభాస్కర్‌నాయుడు, కోఆర్డినేటర్ మునిరత్నం, కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌నాయుడు, అధ్యక్షులు నాగమల్లారెడ్డి నూతన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జులై 31 ప్రభాతవార్త :

బీటెక్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. కురబలకోట మండలం, రామిగానిపల్లెకి చెందిన మధుసూదన్‌రెడ్డి కుమారుడు నవీన్‌కుమార్‌రెడ్డి(29) తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. నవీన్‌కుమార్‌కు చదవడం ఇష్టం లేకపోవడంతో మనస్థాపం చెందిన నవీన్ మంగళవారం రైలులో తిరుపతి నుంచి సిటిఎం రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. సిటిఎంలో దిగి అంగళ్ళు రోడ్డులో వెళ్లాడు. తల్లిదండ్రులకు రాత్రి 8.30గంటలకు చివరిసారిగా ఫోన్‌చేసి తను ఇక చదవలేనని తెలిపాడు. అనంతరం తన భాదను ఫోన్‌లో వాయిస్ మెసేజ్ పంపి చింతచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న కుటుంబసభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు.అప్పటికే మృతి చెంది ఉండడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తాలూకా పోలీసులు మదనపల్లె జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శేఖర్ తెలిపారు.

## హత్యకేసులో నిందితునికి జీవితఖైదు

మదనపల్లెక్రైం, జులై 31 ప్రభాతవార్త :

ఓ టైర్ల కంపెనీలనో పనిచేయడానికి వచ్చిన కార్మికున్ని కత్తితో హత్యచేసి, మరోక వ్యక్తిపై దాడిచేసిన కేసులో నిందితునికి అదనపు జిల్లా జడ్జి బందెల అబ్రహం జీవితఖైదు విధిస్తూ బుధవారం సంచలనం తీర్పు ఇచ్చారు. ఏపిపి, సిఐ కథనం మేరకువివరాలివున్నాయి. పట్టణంలోని భాగ్యలక్ష్మి రైస్‌మిల్లులో టైర్ల తయారీకి వచ్చిన కేరళ మణికంఠన్‌ను 2016న ఆగస్టు 8న రాత్రి హత్య చేయగా, ఆపడానికి అడ్డువచ్చిన రాజష్‌కు గాయాలు అయ్యాయి, సదరు స్థలంలోనే మణికంఠ మృతి చెందాడు. రాజేష్‌ను వైద్యంకోసం ఆసుపత్రికి తరలించారు. దీనిపై రెండవ పట్టణ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సాక్షాదారాలను పరిశీలించిన న్యాయమూర్తి బందెల అబ్రహం ముద్దాయి వంకర సుబ్రమణ్యంన మణికంఠంను హత్య చేసినందుకు జీవిత ఖైదు రాజేష్‌ను తీవ్రగాయాలు చేసినందుకు ఏడు సంవత్సరాల, జైలుశిక్ష, నాలుగువేల రుపాయలు జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. ఈకేసును సమగ్రంగా దర్యాప్తు చేసి ముద్దాయికి జీవితఖైదు పడేలా చేసినందుకు సంబంధిత దర్యాప్తు అధికారులను, కానిస్టేబుల్స్ రుషేంద్ర, సతీష్‌లను ఎస్పి అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**రాజంపేట అర్బన్, జూలై 31, ప్రభాతవార్త:**
రాజంపేట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం సమస్యల పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. అనంతరం ఏఓ సుజాతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా సీఐటీయూ నేత సి.రవికుమార్ మాట్లాడుతూ రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా 14మంది డైలీ వర్కర్స్‌గా పనిచేస్తున్నారన్నారు. రాజంపేట పట్టణాన్ని నిత్యం శుభ్రంగా ఉంచుతూ రాజంపేట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులుగా నిర్వహణలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమీషనర్ రాంబాబు హఠాత్తుగా మీరు అందరూ కూడ పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేయడానికి వీలు లేదని తక్షణమే మీరు విధుల నుంచి తప్పుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. గత రోజుల నుంచి కార్మికులను విధులకు హాజరు కానివ్వకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా డైలీ వర్కర్స్‌గా ఉన్న 14మంది పారిశుద్ధ్య కార్మికులకు గత 4నెలల జీతం ఇవ్వని అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకురాలు డి.లక్ష్మిదేవి, కొండయ్య, సుబ్రమణ్యం, నరసింహులు, ధనమ్మ, నరసయ్య తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## యర్రగుంట్ల సీఐగా నరేష్ బాబు

**యర్రగుంట్ల, జూలై 31, ప్రభాతవార్త:**
కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు బుధవారం నాడు అన్నమయ్య జిల్లా విఆర్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ నరేష్ బాబును కడప జిల్లా ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నియమించినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

## పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**దువ్వూరు, జూలై 31, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో వృద్ధులు, వికలాంగులు, వితంతు తదితర పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. బుధవారం జిల్లా అధికారులు నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌లో పింఛన్ల పంపినీపై పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలో పింఛన్లు పంపిణీ చేసే సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన యూనిఫాం వేసుకొని పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. గురువారం ఉదయం 6గంటలకు పింఛన్లు పంపిణీ చేయాలని ఎవరైనా ఆలస్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బు విశయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగోడు నుండి తెలుగు గంగకు నీరు విడుదల

**దువ్వూరు, జూలై 31, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా వెలుగోడు ప్రాజెక్టు నుండి తెలుగు గంగ ప్రధాన కాలువలకు బుధవారం తెలుగుగంగ అధికారులు విడుదల చేసినట్లు తెలిసింది. వెలుగోడు వద్ద ప్రస్తుతం 1000క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తెలుగుగంగ ప్రధాన కాలువను సుమారు 5000క్యూసెక్కుల నీట ప్రవాహంతో నిర్మించారు. ప్రస్తుతం 1000క్యూసెక్కుల నీటిని వదిలారని అంచెలంచెలుగా పెంచే అవకాశం ఉందన్నారు. వెలుగోడు ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ మాత్రం నీరు ఉందని పోతిరెడ్డిపాడు ద్వారా విడుదల చేసిన కృష్ణా జలాలు వెలుగోడు ప్రాజెక్టుకు చేరుకున్నాయి. వాటి ఆధారంగానే వెలుగోడు ప్రాజెక్టు నుండి తెలుగుగంగ ప్రధాన కాలువకు నీరు విడుదల చేశారు. ఈ నీరు దువ్వూరు మండలానికి చేరాలంటే కనీసం 10రోజులు పట్టే అవకాశం ఉంది.

## ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కడప జిల్లా ఎస్పీ



**ఖాజీపేట, జూలై 31, ప్రభాతవార్త:**
ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌ను బుధవారం కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతూ దొరక్కుండా ఉండే వారి కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని, పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని ఖాజీపేట పోలీసులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఖాజీపేట సీఐ రామాంజులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుకోని ఆవిష్కరణ

**పుల్ల ఐస్‌ని ఎంతో** ఇష్టంగా తింటాం కదూ! ఇంతకీ దాన్నెవరు కనిపెట్టారో తెలుసా.. 1905లో పదకొండేళ్ల ఫ్రాంక్ ఎపర్సన్ ఓ సోడాలో పంచదార వేసి కలిపేందుకు పల్చటి ఉడెన్ స్పూన్ పెట్టాడు. ఆటలో పడి దాని సంగతి మర్చిపోయాడు. అక్కడి మంచి వాతావరణానికి అది కాస్తా గడ్డకట్టేసింది. దాన్ని తీయ బోతే..కప్పులోంచి చెంచాతో సహా వచ్చేసరికి ఫ్రాంక్ ఆశ్చర్యపోయాడు, ఆనందించాడు. అలా అనుకోకుండా పుల్ల ఐస్ ఆవిష్కరణ జరిగింది. ఫ్రాంక్ దానికి 'ఎప్సికిల్' అని పేరు పెట్టారు. తనకెంతో నచ్చడంతో.. రోజూ ఐస్‌పాప్‌లు చేసి బీచ్‌లో అమ్మేవాడు. ఎందరికో నచ్చడంతో దానికి డిమాండ్ పెరిగింది. ఎప్సికిల్‌కు పేటెంట్ తీసుకుని వ్యాపారం చేసి, విజయం సాధించాడు.



## పోటీలలో పాల్గొంటేనే సత్తా తెలిసేది

సబ్ కలెక్టర్ నిదియా దేవి



**రాజంపేట అర్బన్, జూలై 31, ప్రభాతవార్త:**
పోటీల్లో పాల్గొంటేనే సత్తా తెలుస్తుందని సబ్ కలెక్టర్ వి.నిధియా దేవి అన్నారు. ప్రేమ్ చంద్ హిందీ భవణ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి హిందీ వ్యాసరచన పోటీల విజేతలకు బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నిదియా దేవి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. హిందీ ప్రముఖ రచయిత మున్షి ప్రేమ్ చంద్ జయంతి సంధర్భంగా బుధవారం బహుమతుల ప్రధాన కార్యక్రమం సబ్ కలెక్టర్ కార్యాలయం సబ్‌కలెక్టర్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సంధర్భంగా సబ్ కలెక్టర్ నిధియా దేవి మాట్లాడుతూ విధ్యార్థులు తన కార్యాలయానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను కూడ ఆరవ తరగతి నుండే పోటీలలో పాల్గొనడం, బహుమతులు పొందడం జరిగిందన్నారు. తన పాఠశాల రోజులు గుర్తువచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. విధ్యార్థులు ఎక్కడ ఏ పోటీలు జరిగిన దాంట్లో పాల్గొనడం విధ్యార్థులకు ఉండవలసిన ముఖ్య లక్షణం అన్నారు. మొదటి బహుమతిని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థిని ధరణి, ద్వితీయ బహుమతి బివియన్ స్కూల్ విధ్యార్థిని సాదియా, తృతీయ బహుమతి మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థిని గీతిక అందుకున్నారు. బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికి కూడ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, హిందీ ఉపాధ్యయులు చాంద్ బాష, రాజశేఖర్, అల్లాబకషులు పాల్గొన్నారు.





కలెక్టరేట్‌లో ఉన్న వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను సన్మానిస్తున్న పత్రికా ప్రతినిధులు

## చర్మ సంరక్షణ జాగ్రత్తలు !



**చర్మ సంరక్షణ విషయంలో మనం ఓ రకంగా అదృష్టవంతులమే అని చెప్పు కోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు** ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓ సారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతో పాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్య నికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్ డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే - బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.
- అదే విధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయులు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.
- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది.



## చాడీలు వద్దు !

**ఎంత ప్రాణ స్నేహితులైనా..** అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటుచేసు కుంటాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవలు గురించి ఇతర స్నేహితులతో పంచు కోవడం, వారి గురించి నెగెటివ్‌గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం.. వంటివి చేస్తుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడమంటే ఇదే అంటున్నారు నిపుణులు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి నెగెటివ్ అభిప్రాయం ఏర్పడుతుంది. అలాగే మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుంది. ఫలితంగా గొడవలు మరింత పెద్దవవుతాయి. మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుంది. ఇన్ని సమస్యలు కొనితెచ్చు కోవడం కంటే ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా మీ స్నేహబంధమూ మరింత దృఢమవుతుందని చెబుతున్నారు.

## జిల్లా ఎస్పి హార్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీ



**మైదుకూరు జులై 31, ప్రభాతవార్త :**
కడప జిల్లా ఎస్పి హార్షవర్ధన్ రాజు మైదుకూరు డిఎస్పి కార్యాలయం,అర్బన్,రూరల్ పోలీస్టేషన్స్‌లు, బదేల్ అర్బన్, రూరల్ పోలీస్టేషనులు, గోపవరం, పోరుమామిళ్ల, ఖాజీపేట పోలీస్టేషనులను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌లలోని పలు రికార్డులను పరిశీలించారు. నూతనంగా అమలులోనికి వచ్చిన భారతీయ సంహీత చట్టంపై అవగాహన పెంపొందించు కొవాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఏవరైన పిర్యాదు దారులు పోలీస్టేషన్‌కు వస్తే వారితో గౌరవంగా మాట్లాడి వారియొక్క సమస్యను అడిగి తెలుసుకొవాలని, అత్యధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. బహిరంగ మద్యపానం. జరగకుండా చర్యలు తీసుకోవాలని, చోరీలు జరగకుండా పోలీసు గస్తీ ముమ్మరం చేయాలని, విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు కాలనీలను సందర్శించి ప్రజలతో మూఖాముఖీ మాట్లాడి వారి సమమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎస్పి హార్షవర్ధన్ రాజు వెంట మైదుకూరు డిఎస్పి. వెంకటేశులు, రూరల్ సిఐ. శ్రీనాథ్‌రెడ్డి, బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్, పోరుమామిళ్ల సిఐ.చిరంజీవి, ఖాజీపేట సిఐ.రామాంజులు, మైదుకూరు అర్బన్ ఎస్సై ఘణ మద్దులేటి, గోపవరం ఎస్సై రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**లక్కిరెడ్డిపల్లె, జులై 31, ప్రభాతవార్త:**
యువత మత్తు పదార్థాలకు భానిస కాకుడదు దూరంగా ఉండాలని టిడిపి మండల తెలుగుయువత అధ్యక్షుడు పక్కిరయ్య పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది యువత చిన్న ఆనందం కోసం గంజాయి, మాదకద్రవ్యాలు సేవించి సునకానందం పొందుతున్నారని వీటి వల్ల జీవితం నాశనం అవుతుందన్న విషయాన్ని యువత గమనించలేదన్నారు.విద్యార్థి దశ నుంచి మత్తు పానీయాలకు బానీస అవుతున్నారని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 15,16 సంవత్సరాల వయస్సు గల యువత మత్తు పదార్థాలకు భానిస అవుతున్నారని పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టి మత్తు పదార్థాలను అరికట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు నవీణ్కుమారెడ్డి, టిడిపి రాష్ట్ర బిసి కార్య నిర్వాహన కార్యదర్శి శంకారపుజయారం, హారీఫ్, ఓబుల్ రెడ్డి, నాగరాజు, వెంకటరమణ, న్యాయవాది సిద్దయ్య పరమేష్నాయుడు తదితరులు పాల్గొన్నారు

## పొలంబడితో నాణ్యమైన అధిక దిగుబడి

**లక్కిరెడ్డిపల్లె, జులై 31, ప్రభాతవార్త:**
పొలంబడి కార్యక్రమం రైతులకు ఎంతో ప్రయోజనం. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి జేడిఏ బి చంద్ర నాయక్ పేర్కొన్నారు బుధవారం మండలంలోని గంగనపల్లి గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో ఆత్మీయ ఉచ్చరించారు. రైతులకు రులబడి ఆవశ్యకతను తెలియజేశారు. తెగుళ్ల అదనులో పురుగు మందుల వాడకం. ఎరువుల వినియోగం,మొక్కల పెరుగుదల దశలు, ధర్మాలు, జీవ సంబంధ కీలకాంశాలు వివరణాత్మకంగా తెలిసేవి. నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు ఉచితంగానే సలహాలు, సూచనలు అందజేస్తారన్న సాంకేతిక మొలకుల ధర అతి తక్కువ ఖర్చుతో మేలైన అధిక దిగుబడి సాధించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు చేయరాని ఏవో రమేష్ బాబురావు వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష సాయి నాగరాజు రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామ రైతాంగం పాల్గొన్నారు.

## రాజంపేట డీఎస్పీగా ప్రకాష్ రావు

**రాజంపేట అర్బన్, జూలై 31, ప్రభాతవార్త:**



రాజంపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా కూరపాటి ప్రకాశరావును నియమిస్తూ బుధవారం డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్పీల బదిలీల్లో భాగంగా ప్రకాశరావును ఇక్కడకు బదిలీ చేశారు. ప్రస్తుతం ఆయన విజయవాడ దిశ స్టేషన్‌లో పనిచేస్తున్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం పెద్దకొట్టాలపల్లికి చెందిన ప్రకాశరావు గతంలో జిల్లాలోని రాయచోటి సీఐగా పనిచేశారు. పుల్లంపేట మండటం టి.కమ్మపల్లెలో వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా విఆర్ఎస్ తీసుకొనే యోచనలో ప్రకాశరావు ఉన్నారు.

### అన్నమయ్య ప్రాజెక్టు త్వరగా నిర్మించాలని

## మంత్రి లోకేష్‌కు పార్టీ నేతల వినతి



**రాజంపేట అర్బన్, జూలై 31, ప్రభాతవార్త:**
అన్నమయ్య ప్రాజెక్టు త్వరితగతిన నిర్మించి త్రాగు, సాగునీటి సమస్య పరిష్కరించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి వర్యులు నారా లోకేష్‌కు రాజంపేట మండల నేతలు విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గ టీడీపీ ప్రధాన సమస్యల మీద వినతిపత్రం ఉండవల్లిలోని స్వగృహంలో లోకేష్‌ను రాజంపేట మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, అన్నమయ్య జిల్లా కాకతీయ సేవాసమితి కమ్మసంఘం అధ్యక్షులు గొల్లపూటి శివన్నారాయణ చౌదరి, కొమ్మి సాంబశివయ్య నాయుడు, దొంతం శివ, యూనిట్ ఇంచార్జ్ ముల్లగూరి మణి, ఉపసర్పంచ్ మేక నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య, నాగినేని దివాకర్, వేణు, కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, చంగల్ రాయుడు, మైనారిటి నాయకులు అబుబకర్, కరీం, దుగ్గినేని శంకర తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్య పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించాలని వారు తెలిపారు.

## నక్కలపల్లిలో పారిశుద్ధ్యపనులు

**చిట్వేలి, జూలై 31, ప్రభాతవార్త**
మండల పరిధిలోని నక్కలపల్లి పంచాయతీలో సర్పంచ్ మద్దిన రామసుబ్బమ్మ కుమారుడు చంద్రమోహన్ బుధవారం పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారుల ఆదేశలతో గ్రామ కార్యదర్శి జయలలిత ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా ట్యాంకులను శుభ్రం చేయించడం, పిచ్చి మొక్కలు తొలగించుట, చెత్త నిల్వాలు, దిబ్బలు తొలగించుట మరియు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించుట తదితర స్వచ్ఛత పనులను చేపట్టినట్లు తెలిపారు.

